క్లుప్తంగా

కేజీబీవీ విద్యార్థిని అదృశ్యం

తరిగొప్పుల: కస్తూర్బా గాంధీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అదృశ్యమైంది. శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో అల్పాహారం చేసేందుకు పాఠశాల విద్యార్థులను సిబ్బంది పిలవగా ప్లేట్ తీసుకువస్తానని గదిలోకి వెళ్లిన విద్యార్థిని కనిపించకుండా పోయింది. సదరు విద్యార్థిని వద్ద మొబైల్ ఫోన్ దొరికిందని, అట్టి విషయాన్ని సిబ్బంది పాఠశాల ప్రత్యేక అధికారినికి దృష్టికి తీసుకువెళ్లారని, దీంతో భయభ్రాంతికి గురై పాఠశాల నుంచి పారిపోయినట్లు విశ్వసనీయ సమాచారం. పాఠశాల ప్రధాన ద్వారం మూసి ఉన్నప్పటికీ గదిలోని కిటికీ ఇనుప గ్రిల్స్ లేకపోడంతో దానిగుండ విద్యార్థిని పారిపోయినట్లు అనుమానం వ్యక్తం అవుతుంది. కాగా, ఇట్టి విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఓ సునీత ఫిర్యాదు చేసినట్లు ఎస్సై శ్రీదేవి తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయల సమస్యల పట్ల అనుసరిస్తున్న ఉదాసీనత వైఖరిని విడనాడి తక్షణమే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్ డిమాండ్ చేశారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నా విద్యారంగంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన ఉందన్నారు.

‘గులాబీ జెండా ఎగరాలి’

రఘునాథపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో జరిగిన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో గ్రామ గ్రామాన జరిగిన అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని, 17 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి విస్మరించి ప్రజలను నిలువునా మోసం చేస్తుందన్నారు. వై కుమార్‌గౌడ్, ముసిపట్ల విజయ్, పెండ్లి మల్లారెడ్డి, మడ్లపల్లి సునీత, గైని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సాయం



ఆలయంలో నిర్మించిన రేకుల షెడ్డు

చిల్పూరు: కొండాపూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి దాత బంగారి రెడ్డి కుమారుడు పింగిళి యోగానందరెడ్డి రూ.2.40 లక్షల విరాళం అందజేశారు. కాగా, శుక్రవారం విరాళంతో ఆలయ కమిటీ ఆలయంలో రేకులషెడ్‌ను నిర్మించింది.

అభినందనీయం



దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతి కోసం పూర్వవిద్యార్థుల తోడ్పాటు అభినందనీయమని ఎంఈఓ జి.కళావతి అన్నారు. శుక్రవారం చిన్నమడూరు ఉన్నత పాఠశాలలో 1993–94 పదోవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాలకు బీరువా, పోడియం బహూకరించారు.

గోదావరి జలాలతో చెరువులు నింపుతాం



బచ్చన్నపేట: గోదావరి జలాలతో చెరువులను, కుంటలను డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చొరవతో నింపుతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు అన్నారు. శుక్రవారం లక్ష్మాపూర్ గ్రామం వద్ద ఉన్న గోదావరి పైపులైన్ డెలివరీ పాయింట్ నుంచి బండనాగారం గ్రామ చెరువు, కుంటలకు వెళ్లే కాల్వకు మరమ్మతు పనులు చేయించారు. దేవస్థాన మాజీ చైర్మన్ చల్ల సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీధర్‌రెడ్డి, ప్రవీణ్ ఉన్నారు.

ఆస్పత్రి ఆవరణలోకి పాము



స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోకి శుక్రవారం పాము రావడంతో ఆస్పత్రికి వచ్చిన రోగులు, వైద్య సిబ్బంది ఆందోళనకు గురైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఘన్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని శుక్రవారం ఓ పాము రావడంతో అక్కడ ఉన్న రోగులు గమనించి ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. వెంటనే విషయాన్ని వైద్య సిబ్బందికి తెలుపగా వారు పాములు పట్టే స్నేక్ క్యాచర్ రమణాకర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే అతడు ఆసుపత్రికి చేరుకుని పామును పట్టుకోవడంతో రోగులు, ఆస్పత్రి సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.

చెత్తకు నిప్పు



చెత్తకు నిప్పంటించడంతో వెలువడుతున్న పొగ

జనగామ: పట్టణంలోని జూబ్లీ గార్డెన్ వెంన్న కుంట ఏరియాలో రోడ్డుపై పేరుకుపోయిన చెత్తకు నిప్పు అంటించారు. చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలే తప్ప, నిప్పు అంటించరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ నిర్లక్ష్యం ప్రదర్శించారు. చెత్త నుంచి వచ్చే పొగతో సమీపంలో నివసిస్తున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

రోడ్డుపై మురుగు ప్రవాహం



రోడ్డుపై చేరిన డ్రైయినేజీ నీరు

జనగామ: 17వ వార్డు పరిధిలో రోడ్డుపై మురికి నీరు వచ్చి చేరడంతో కాలనీవాసులు అసౌకర్యానికి గురయ్యారు. శ్రీడెయినేజీలను శుభ్రం చేయడంలో పుర పాలిక శాఖ నిర్లక్ష్యంగా వహించడంతో అందులో సిల్ట్ నిండి మురికి నీరంతా రోడ్డుపై ప్రవహిస్తుంది. దీంతో దుర్వాసన వెదజల్లడంతో పిల్లలు, వృద్ధులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

పాలకుర్తి టౌన్: మహిళా సంఘాలు సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని డీఆర్డీఓ వసంత అన్నారు. శుక్రవారం మండల సమాఖ్య ఆవరణంలో నిర్వహించిన సంబరాల్లో భాగంగా కళాకారుల తో కళాజాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వడ్డీ లేని రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వియోగం చేసుకోవాలని కళాకారులు కళాజాతా నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ ఏపీడీ నూరోద్దీన్, ఏపీఎం నరేందర్, వెంకన్న, కళాకారులు కారుపోతుల సోమయ్య, స్వప్న, జనగామం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నర్మెట: మహిళా గ్రూపులకు ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీఓ బోడపాటి అరవింద్ చౌదరి, ఏపీఎం మాదారపు రవి అన్నారు. మహిళాశక్తి సంబరాల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన కళాజాతా బృందం అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. సమాఖ్య అధ్యక్షురాలు మమత, మంజుల, స్వేతారాణి, సీసీలు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న డీఈఓ

జనగామ రూరల్: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డులోని సేయింట్ మేరీ హైస్కూల్‌లో శుక్రవారం జిల్లా స్థాయి కామిక్ రైటింగ్ పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొని కార్టూన్‌లు గీసి తమ ప్రతిభను చాటారు. కాగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ భోజన్న గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లతోపాటు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పోటీల ఇన్‌చార్జ్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి బొమ్మనబోయిన శ్రీనివాస్, శామ్యూల్ ఆనంద్, నవీన్, అనిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



ఉపాధ్యాయుడి పిల్లలు, టీచర్లతో ఎస్సై మనీష

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక సౌకర్యాలతో పాటు అర్హత కల్గిన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందిస్తున్నారని, ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్సై మనీష అన్నారు. పాంనూర్ మండల పరిషత్ యూపీఎస్‌ను ఎస్సై శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు సిరికొండ కుమారస్వామి ముగ్గురు పిల్లలను అదే పాఠశాలలో చేర్పించిన విషయం తెలుసుకుని ఉపాధ్యాయుడిని, పిల్లలను ఎస్సై అభినందించారు. హెచ్‌ఎం రఘుప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా ‘పల్లా’ జన్మదిన వేడుకలు



జనగామ: రక్తదాన శిబిరంలో డాక్టర్ సుగుణాకర్ రాజు, పట్టణ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, నాయకులు

సాక్షి నెట్‌వర్క్: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కాగా, జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా, 50 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం దానం చేశారు. ప్రముఖ వైద్యుడు పగిడిపాటి సుధ సుగుణాకర్‌రాజుతో పాటు పలువురు రక్తదానం చేశారు. అలాగే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణాపురం ఆంజనేయస్వామి దేవాలయంలో మహా మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం



జనగామ: పట్టణంలోని 12వ వార్డులో శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిట్ల అంజమ్మ, పళ్ళ రమ, వంగ యుగేందర్, ఎనగందుల వెంకటేష్, శ్రీరామ్ శ్రీనివాస్, వెంకటేష్, సమ్మయ్య, కుడికాలు రాజు ఉన్నారు.

‘దేవాదుల’ నుంచి నీటిని విడుదల చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌కు చెందిన ఛాగల్లు పంప్‌హౌజ్ నుంచి ఛాగల్లు, విశ్వనాథపురం, ఇప్పగూడెం, పాలకుర్తి తదితర ప్రాంతాలకు నీటిని విడుదల చేయాలని ఛాగల్లు మాజీ ఎంపీటీసీ కనకం స్వరూప, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గణేష్ డిమాండ్ చేశారు. ఛాగల్లు పంప్‌హౌజ్ కెనాల్ నుంచి రిజర్వాయర్ నీటిని విడుదల చేయాలని కోరుతూ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయంలో రైతులతో కలిసి వారు శుక్రవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం దున్నకాలు, వరినాట్ల సమయం కావడంతో సాగునీరు అందక ఛాగల్లు, విశ్వనాథపురం, ఇప్పగూడెం తదితర ప్రాంతాల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వేసిన వరినాట్లు, పత్తి మొక్కలు ఎండిపోతున్నాయని, కనీసం పశువులకు సైతం నీరు లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారన్నారు. ఈ విషయమై ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించాలని, ఛాగల్లు పంప్‌హౌజ్ కెనాల్ నుంచి నీరు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

పరామర్శ

పాలకుర్తి: ఇటీవల కాలుకి ఆపరేషన్ చేసుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వావిలాలకు చెందిన రాష్ట్ర దివ్యాంగుల సమితి జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం పరామర్శించారు. అలాగే గ్రామంలో మృతి చెందిన కూనబోయిన కోమురయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రావులసతీష్, అనపర్తి యాకూబ్‌లను పరామర్శించారు. అలాగే పాడిశెట్టి మహేందర్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

నివాళి

జనగామ: జనగామ పట్టణ సీనియర్ జర్నలిస్టు మాదంశెట్టి శివకుమార్ తల్లి మనమ్మ (90) మృతి చెందింది. కాగా, శుక్రవారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, కోశాధికారి బెజుగం భిక్షపతిలు మనమ్మ మృతదేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు.

తండాలను బమ్మెరలో చేర్చాలి



పాలకుర్తి: 2018 వరకు బమ్మెర ఎంపీటీసీ స్థానంలో ఉన్న తమ తండాలను బమ్మెరలోనే చేర్చాలని గిరిజన సంఘం నాయకుడు రమేష్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎన్నిక

రఘునాథపల్లి: మండలంలోని దాసన్నగూడెం గ్రామానికి చెందిన బొక్క రామచంద్రయ్య టీడీపీ మండల అధ్యక్షుడిగా మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల మల్లేష్, రాష్ట్ర నాయకులు ఎండీ జహంగీర్, ఉమ్మగోని నర్సయ్యల సమక్షంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామచంద్రయ్య, ఉపాధ్యక్షులు సత్తయ్య, తానాజీ, ఈర్యానాయక్, మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, ప్రచార కార్యదర్శి వీరస్వామి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నిర్మాణాల్లో నిబంధనలు తప్పనిసరి

● హౌసింగ్ కార్పొరేషన్ ఏఈ ప్రీతి



తరిగొప్పుల: ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఏఈ, ఎంపీడీఓ

తరిగొప్పుల: ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టాలని హౌసింగ్ కార్పొరేషన్ ఏఈ ప్రీతి సూచించారు. ఎంపీడీఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఆమె లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మండలానికి ఎమ్మెల్యే కోటా కింది 62 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సమక్షంలోనే ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయాల్సిందిగా సూచించారు. ఎస్సై గుగులోత్ శ్రీదేవి, ఏపీఎం విజయ, ఎంపీఓ మాలతి, పింగిళి జగన్మోహన్‌రెడ్డి, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, చిలువేరు లింగం,బూస యాదగిరి, ముద్దసాని వెంకట్‌రెడ్డి, సాయిల్ల రాజు, రాచకొండ సంపత్,మద్రికుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ

నర్మెట: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుక్రవారం ఎంపీడీఓ బోడపాటి అరవింద్ చౌదరి మంజూరు పత్రాలను అందజేశారు. తొలి విడతలో 106 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటాలో ఇళ్లను అధికారులు మంజూరు చేశారు. నర్మెట-19, ఆగాపేట-6, అమ్మాపురం-7, డీసీ తండా-3, గండిరామారం -6, హన్మంతాపురం-10. గుంటూర్‌పల్లి-3, ఇప్పలగడ్డ-7, ఇసుకబాయితండా-2, కన్నెబోయిన గూడెం-4, లోక్యతండ-3, మచ్చుపహాడ్-8, మలక్‌పేట-6, మాన్సింగ్‌తండా-7, సూర్యబండతండా -4, వెల్దండ-11, కాగా బొమ్మకూర్ పాయిలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రవిందర్, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

జనగామ రూరల్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. మండలంలోని 20 గ్రామ పంచాయితీల్లో ఎంపికైన 119 మంది లబ్ధిదారులకు ఎంపీడీఓ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జీపీ కార్యదర్శులు లబ్ధిదారులకు అందజేశారు. హౌజింగ్ ఏఈ మధు, జూనియర్ అసిస్టెంట్ సృజన పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేయించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ గోపీరామ్

● ఆర్డీఓ గోపీరామ్

బచ్చన్నపేట: 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను ఓటరుగా నమోదు చేయించాలని జనగామ ఆర్డీఓ గోపీరామ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బీఎల్ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ రామానుజాచారి, ఎంపీడీఓ వెంకటమల్లికార్జున్, ఎంఆర్ఐలు వంశీ కృష్ణ, మున్వర్, ఆయా గ్రామాల బీఎల్ఓలు పాల్గొన్నారు.

జీలుగతో భూసారం పెంపు

● ఏడీఏ వసంత సుగుణ



జీలుగ పంటను పరిశీలించిన సుగుణ

దేవరుప్పుల: వ్యవసాయ క్షేత్రాల్లో పంటల సాగుకు ముందు జీలుగ వేయడం వల్ల భూసారం పెరుగుతుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఏడీఏ వసంత సుగుణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జీలుగ పంట సాగును ఆమె పరిశీలించారు. పంటల మార్పు చేయడంతోపాటు జీలుగు విత్తనాలు వేసి ఎదిగిన పంటను కలియదున్నడం వల్ల బలసంవర్ధకంగా భూమి మారి సాగు చేసే పంటలు రోగాల బారిన పడకుండా అధిక దిగుమతి పొందుతారని సూచించారు. రఘునాథపల్లి ఏవో ఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ సాగర్, ఆదర్శ రైతులు లెక్కల ఇంద్రసేనారెడ్డి, ఆవుల సురంజన్ రెడ్డి,ఊఉగు సత్యనారాయణ, వెంకటయ్య, యాదయ్య పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి



శ్రీనివాస్‌రెడ్డి

తరిగొప్పుల: రాబోయే స్థానిక సంస్థలు ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పరిషత్, సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపున్చిరు.

మండల అభివృద్ధికి కృషి



దేవరుప్పుల: మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎంపీడీఓ టి సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల ఎంపీడీఓగా ఉన్న కె.లక్ష్మీ నారాయణ ఉద్యోగ విరమణ పొందడంతో ఎంపీఓ కొనసాగుతున్న టి.సురేష్‌కుమార్‌కు జిల్లా సీఈఓ.. ఎంపీడీఓగా ఉత్తర్వులు జారీ చేయడంతో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మండల పరిశీలనకు వచ్చిన డీపీఓ స్వరూప శుభాకాంక్షలు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



విద్యార్థుల తల్లిదండ్రులు నిర్మిస్తున్న గదులను పరిశీలిస్తున్న రాంబాబు

రఘునాథపల్లి: ఖిలాషాపూర్ ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. శుక్రవారం పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంచిన హెచ్‌ఎం ఆలేటి యాదవరెడ్డి, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. పాఠశాలకు మూడు అదనపు తరగతి గదులు, సరిపడు టాయిలెట్స్ మంజూరు చేయాలని హెచ్‌ఎం వినతి పత్రం అందజేశారు. తరగతి గదుల కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు శ్రమదానంతో గదులు నిర్మించుకోవడాన్ని చూసి రాంబాబు వారిని అభినందించారు. మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, తోటకూర రమేష్, మేకల నరేందర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి



కుటుంబసభ్యులతో ధర్నా చేస్తున్న పోతన

పాలకుర్తి టౌన్: మంజూరైన ఇందిరమ్మ ఇల్లును గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు తొలగించారని ఆరోపిస్తు శుక్రవారం బమ్మెర గ్రామానికి చెందిన బరిగెల పోతన కుటుంబ సభ్యులతో శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పోతన మాట్లాడుతూ రెండు నెలల క్రితం బమ్మెర వచ్చిన కలెక్టర్ రిజ్వాన్ భాష తనకు ఇల్లు మంజూరు చేస్తూ కట్టుకోవాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కాగా, గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఇల్లు మంజూరు అయితే రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. వెంటనే ఇళ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ధర్నాలో పోతన భార్య రేణుకతోపాటు ఇద్దరు పిల్లలు పాల్గొన్నారు.

పెంచిన పింఛన్లు ఇవ్వాలి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వితంతువులకు పెంచిన పింఛన్లను వెంటనే ఇవ్వాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ మేనిఫెస్టోపై ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెస్పీ అధికార ప్రతినిధి సందెన రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు పత్తి సిద్దిరాంలు, సిద్దారెడ్డి, కనుకయ్య, స్వామి, ఎల్లయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బండి సంజయ్ జన్మదిన వేడుకలు

జఫర్‌గఢ్: కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లుపంపిణీ చేశారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోచయ్య సేవలు మరువలేనివి

బచ్చన్నపేట: కొన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేముల పోచయ్య మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంగౌడ్ అన్నారు. శుక్రవారం పోచయ్య మృత దేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కొడవటూర్ దేవస్థాన చైర్మన్ మల్లారెడ్డి, జంగిటి విద్యానాథ్, వెంకట్‌రెడ్డి, ఎల్లయ్య, బాలకిషన్‌గౌడ్, ఆగయ్య, సిద్దిరాములు, అంజి, మహేందర్, బిక్షపతి, చంద్రయ్య ఉన్నారు.

శ్రీనివాస్‌జీ సేవలు..

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా బడుగుల అభ్యున్నతి కోసం పాటుపడిన శ్రీనివాస్‌జీ సేవలు మరువలేనివని తెలంగాణ గిరిజన కార్పొరేషన్ స్టేట్ మాజీ చైర్మన్ మోహన్ గాంధీనాయక్ అన్నారు. శుక్రవారం కడవెండి పడమటి తోట ప్రాంగణం వద్ద మాజీ సర్పంచ్ అస్నాల శ్రీనివాస్‌జీ వర్ధంతి పురస్కరించుకొని ఆయన స్మారక స్థూపానికి కుటుంబ సభ్యులు తదితరులు నివాళులర్పించారు.

‘స్థానికం’లో కాంగ్రెస్ సత్తా చూపాలి

కొడకండ్ల: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చే అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి సత్తాను చూపాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ కోరారు. శుక్రవారం హక్యతండాలో నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.

తహసీల్దార్‌ను కలిసిన నాయకులు

రఘునాథపల్లి: రఘునాథపల్లి తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఫణికిషోర్‌ను శుక్రవారం కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్ కార్యాలయంలో బొకేలు, శాలువాలతో సత్కరించారు. మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, కోళ్ల రవి, మేకల నరేందర్ ఉన్నారు.


ఆర్థికసాయం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన పేద విద్యార్థిని యాతం సంధ్యారాణికి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి పంపిన రూ.5 వేల సాయం మాజీ ఎంపీటీసీలు ఇల్లందుల ప్రవంతి మొగిళి, బాదవత్ దేవేందర్‌నాయక్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంధ్యారాణి ఇంటర్ ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించి ఎంసెట్‌లో ప్రతిభ కనబరిచిందన్నారు. పై చదువులకు బ్రహ్మారెడ్డి ఆర్థికసాయం అందజేయడం అభినందనీయమన్నారు. మాజీ వార్డు సభ్యులు కాట సుధాకర్, ఎల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..

బచ్చన్నపేట: అనారోగ్యంతో బాదపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు తేలుకంటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సామాజిక సేవా కర్త కోడూరి శివకుమార్ గౌడ్ రూ. 5వేల సాయం అందజేశారు.

క్రీడాకారిణికి..



చిల్పూరు: పల్లగుట్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న క్రీడాకారిణి కోల సాయిప్రియ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. కాగా, సాయిప్రియకు చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు శుక్రవారం ఆర్థికసాయం పంపగా హెచ్‌ఎం పెనుమాటి వెంకటేశ్వర్లు అందజేశారు. హెచ్‌ఎం మాట్లాడుతూ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొన్న సాయిప్రియ ప్రతిభ కనబరిచి ఆగస్టులో బిహార్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావుకు వ్యాయామ ఉపాధ్యాయుడు దేవ్‌సింగ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, చిర్ర వెంకటేశ్వర్లు, జీడి ఆనందంలు కృతజ్ఞలతు తెలిపారు.

కాల్వకు మరమ్మతు

చిల్పూరు: సాగునీటి సమస్యను పరిష్కరించాలని పల్లగుట్ట గ్రామానికి చెందిన చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో రైతులు ఈనెల 9వ తేదీన ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కాగా, శుక్రవారం అధికారులు గ్రామంలోని బర్రెంకల చెరువు నుంచి వెంకటాద్రి చెరువు వరకు వెళ్లే కాల్వకు పొక్లెయినర్‌తో మరమ్మతు పనులు చేయించారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎలగందుల బార్గవి-శేఖర్ దంపతులు రూ.5వేల విరాళం అందించారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

‘బీఆర్‌ఎస్ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి’

కొడకండ్ల: ఉనికిని కాపాడుకొనేందుకై బీఆర్‌ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. రామేశ్వరం గ్రామ పరిధిలోని పలుగుల తండాకు చెందిన ఎస్టీ సెల్ నాయకులు సురేష్‌నాయక్, నరేష్‌నాయకులు శుక్రవారం తిరిగి సొంతగూటికి చేరగా వారు కండూవాలు కప్పారు. కార్యక్రమంలో శ్రీనునాయక్ పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

దేవరుప్పుల: మండలంలోని వాగు పరివాహక ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు అనివార్యమని ఎస్సై ఊర సృజన్‌కుమార్ అన్నారు. శుక్రవారం గొల్లపల్లిలో వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న తీగల వెంకన్న పై కేసు నమోదు చేశామని, ట్రాక్టర్ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.